ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

112900

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-30	5-00	5-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్ 249 సెం మీ వరకు సెం మీ	కి	4-00
కంట్రాక్టు 250 సెం మీ 12 నెలలకు		8-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం మీ	కు	4-00
ప్యానల్స్, క్యాబినెట్	కు	30/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు	కు.	25/-

(సర్చార్జి 10% అదనం)
వివరాలకు : అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

సంపుటి : 13 సంచిక 278 * సికిందరాబాద్ 1—8—1973 బుధవారం * 6 పేజీలు : 14 పైసలు

ఈనెల 18 నుండి ఢిల్లీలో భారత, పాక్ అధికారుల చర్చలు కొనసాగింపు

రానున్న యత్నం సఫలం కాగలదని ఉభయ పక్షాల ఆశాభావం

సమితిలో బంగ్లా దేశ్ సభ్యత్వమే వివాదాంశమని
ఆగాషాహీ వక్రభాష్యం: నిజం కాదని హక్సార్ వివరణ

న్యూఢిల్లీ జూలై 31 (పి టి ఐ, యు ఎన్.ఐ)

పాక్ యుద్ధఖైదీల పరటాయింపు యుద్ధనేరాలు చేసిన వారిపై విచారణ పాకిస్తాన్‌లోని బెంగాలీలు, బంగ్లాదేశ్‌లోని పాకిస్తానీలను స్వదేశాలకు తరలించడం వంటి సమస్యలపై ఈనెల 24 నుండి రావల్పిండిలో జరిగిన భారత పాకిస్తాన్ అధికారుల స్థాయి చర్చలను ఆగస్టు 18న ఢిల్లీలో తిరిగి కొనసాగించనున్నారు

చర్చలపై ప్రధానికి హక్సార్ వివరణ

ఇక్కడికి తిరిగి వచ్చిన వెంటనే శ్రీ హక్సార్ ప్రధాని ఇందిరాగాంధీకి జరిగిన చర్చలను గురించి వివరించారు

యుద్ధ నేరాంపై పాక్ యుద్ధ ఖైదీలో

(మిగతా 2వ పేజీలో)

నిక్సన్ పై అభిశంసన తీర్మానం

పార్లమెంటు దిగువ సభలో ప్రతిపాద

వాషింగ్టన్ జూలై 31 (యు పి ఐ)

1969 70 సంవత్సరాలలో కాంబోడియాలో రహస్యంగా బాంబుదాడులు జరిపి దారన్న కారణంగా అధ్యక్షుడు నిక్సన్‌ను అభిశంసించాలని కోరుతూ తొలి తీర్మానాన్ని అమెరికా పార్లమెంటు దిగువ సభలో నేడు డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడు రాబర్ట్ డ్రినాన్ ప్రవేశపెట్టారు

అనుబంధ కళాశాల అధ్యాపకుల కోర్కెల్లో చాలావరకు అంగీకారం

సరీన్‌తో సారధ్య సంఘం ప్రతినిధుల చర్చలలో నిర్ణయాలపై అధికార ప్రకటన

హైదరాబాద్ జూలై 31 (పి టి ఐ)

గ్రాంటు విడుదల జేసిన తేదీ నుండి వేతనాలు చెల్లించుటకు ఒక నెల లేదా అంతకు మించి అలస్యమైతే అనుబంధ కళాశాల అధ్యాపకులకు అధ్యాపకేతర సిబ్బందికి ప్రభుత్వమే సరాసరి వేతనాలను చెలిసి ద

అనుబంధ కళాశాల అధ్యాపకుల సారధ్య సంఘం రాష్ట్ర గవర్నరీ సలహాదారు శ్రీ హెచ్ సి సరీన్‌తో మధ్యాహ్న నాడు ఇక్కడ జరిగిన సమావేశంలో అధ్యాపకుల సంఘం కోర్కెలలో చాలా వాటిపై నిర్ణయాలు తీసుకున్నట్టు నేడు జారీ చేసిన అధికార ప్రకటనలో తెలిపారు

గ్రాంటు బకాయిలు 22 లక్షల రూపాయలకు పైగా తక్షణ చెల్లించడానికి ప్రభుత్వము అంగీకరించినది విశ్వవిద్యాలయ విద్యాశాఖ సంచాలకుడు జేసిన నిధులు కేంద్ర నిధి బకాయిలు 7 లక్షల రూపాయలనుకూడా తక్షణం చెలించడానికి నిర్ణయించారు జూన్ 17వ తేదీనుండి 38 రోజులు సమ్మె జేసిన అనుబంధ కళాశాల అధ్యాపకులు ఇబ్బందులను నివారించే ఉద్దేశంతో పదిహేను రోజుల జీతాన్ని అడ్వాన్సుగా ఇచ్చి ఆ సొమ్మును 15 నెలవరి వాయిదాలలో వసూలు చేయడానికి కూడా నిర్ణయించారు

ఇంటిఅద్దె అలవెన్స్ చెలించాలనే కోర్కెను వేతనాల దృష్ట్యా అంగీకరించడం సాధ్యం కాదని ప్రభుత్వం స్పష్టంచేసినదని ఆ ప్రకటనలో తెలిపారు ఒకే ఉద్యోగం విరమించినపుడు పింఛను తదితర సౌకర్యాలు గురించిన కోర్కెలను వివరంగా పరిశీలించి, త్వరలో నిర్ణయం గైకొనడానికి ప్రభుత్వం అంగీకరించినది

మాజీ మంత్రి శ్రీప ఎసిరెడ్డి గుంటూరు పురప్రముఖుడు శ్రీ జేబీ రాజు హనుమయ్య కూడా చర్చలకు హాజరైనారు

ప్రస్తుతం గాంధీ పొందని ఆంధ్రప్రాంతంలోని తొమ్మిదికళాశాలలకు తెలంగాణా ప్రాంత లోని మూడు కళాశాలలకు వచ్చే విద్యాసహాయం వత్తరంనుండి మాదిరిమూడు పాళ్ళు ఎయిడ్ మంజూరుచేయడానికి ప్రభుత్వం అంగీకరించినా నేడు ఉత్తర్వులను కూడా జారీచేసినది

ఆ నిర్ణయానుసారం పయోజనం పొందే తెలంగాణాలోని మూడు కళాశాలలు పేర్లు వరంగల్‌లోని సి కె ఎం కళాశాల నల్గొండ జిల్లా కోదాడలోని కె. ఆర్ ఆర్ కళాశాల వరంగల్‌లోని లాలబహదూర్ కళాశాల

అధ్యాపకులకు వేతనాలను సక్రమంగా చెల్లించేవిషయంలో ఏదో ఒక కారణంవల్ల గ్రాంటును విడుదల చేయడంలో కొంత ఆలస్యం సంభవించినప్పటికి నిర్ణీతతేదీన వేతనాలు చెల్లించవలసినబాధ్యత మేనేజ్‌మెంటుదేనని అటి సందర్భాలలో రెండు నెలలపాటు వేతనాలు చెలించకపోతే అధ్యాపకులకు నేరుగా వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వమే ఏర్పాట్లు జేసుందనికూడా సమావేశంలో నిర్ణయించారు

లెక్కలను ఆడిట్ రీసేలుగా పదిశాతం సొమ్మును మినహాయించి మూడునెలలొక సారి వేతనాలు మొత్తాన్ని ప్రభుత్వం ఇంతవరకు మంజూరు జేసున్నది. మినహాయించే మొత్తాన్ని పదిశాతం నుండి ఐదు శాతానికి తగ్గిస్తే అంతే కాక మేనేజ్‌మెంట్లు వేతనాలను సక్రమంగా చెల్లించేటు తోడ్పడే నిమిత్తం నెలవారి పాతిపదికపై గ్రాంటు ఇవ్వడానికి ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)

ప్రతిపక్షాల బంద్‌లకు ప్రతిఘటన

కాంగ్రెస్ వాదులకు ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ జూలై 31 (యు ఎన్ ఐ)

కాంగ్రెస్‌ను నాయకత్వాన్ని కించపరచడంలో పతిపక్షాలతో కలసి వ్యవహరిస్తున్నట్టుగా తలిసి సభ్యులపై "కలిసి క్రమశిక్షణ చర్యలు" గైకొనడం జరగగలదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు హెచ్చరిక చేసింది

పార్లమెంటులోను లాబీలోను కొందరు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు పార్టీని నాయకత్వాన్ని, బాధ్యతారహితంగా విమర్శిస్తు డడం తీవమైన విషయంగా కార్యవర్గం భావిస్తున్నది

కొన్ని నెలల్లోగా ఈ సమస్యనుకార్యవర్గం చర్చించినదనీ, అధోరణిని అణచివేయడానికి కఠినచర్యలు గైకొనాలని నిర్ణయించిందనీ నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు

పార్టీ యంత్రాంగంలోని లోపాలను గురించిన ఫిర్యాదులపై సభ్యులు రచ్చకెక్కడానికి మాత్రం పార్టీ అధ్యక్షుడు శ్రీ శంకరదయాళ్ శర్మ కేంద్ర పార్లమెంటరీబోర్డు దృష్టికి తీసుకురావాలని కార్యకర్తల సభ్యులలో అధిక సంఖ్యాకులు అభిప్రాయపడ్డారు

వలసవాదం "బి డి"లను గురించి భాష్యం సేకరణలో మందగొడితనం గురించి కార్యవర్గం చర్చించింది

వారాపతికల యాజమాన్యం విశేషీకరణపై చర్చ వాయిదా పడినది

దరల పెరుగుదల సమస్యపై పతిపక్షాలు బంద్‌లను వ్యతిరేకించవలసిందనీ, అట్ల విధ్వంసనాత్మక చర్యలవల నిజంగా పేదలకే హానికరంగలదని పజలకు విశదం చేయవలసిందనీ కాంగ్రెస్ వాదులను ప్రధాని కోరారు

ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడానికి తీవ్రమైనచర్యల ఆవశ్యకత

రాజ్యసభలో 5వ ప్రణాళికా విధాన పత్రంపై చర్చప్రారంభిస్తూ మంత్రి ధార్ సూచన

న్యూఢిల్లీ జూలై 31 యు ఎన్ ఐ

దేశ ఆర్థిక వ్యవస్థలో దవ్యోల్బణంవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కోవడానికి తీవ్ర చర్యలు అవసరమని ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ డి. పి ధార్ నేడు వివరించారు

"ఐదవ పంచవర్ష ప్రణాళిక విధాన పత్రం"పై రాజ్యసభలో చర్చ ప్రారంభం కావడానికి ముందు మాటాడుతూ ఈ విషయంలో జరిగే కృషి ప్రణాళిక కమానికి అనుగుణంగా ఉండాలని శ్రీ ధార్ అన్నారు

దవ్యోల్బణాన్ని అదుపులేకుండా వదలివేయరాదనీ దవ్యోల్బణం వల్ల ఏర్పడిన పరిస్థితి నెదుర్కోవడంతో ప్లానింగ్‌కు ప్రత్యేక సంబంధం ఉన్నదనీ ఆయన అన్నారు

క్లిష్టమైన సామాజిక ఆర్థిక వాతావరణంలో ఐదవ ప్రణాళికను రూపొందించడం జరుగుతున్నదనీ దానికి దవ్యోల్బణంతో దైనందని ఆయన అన్నారు

దవ్యోల్బణం అనేది ప్లానింగ్‌కు పూర్తిగా విరుద్ధమైనదని కేవలం ద్రవ్య ఆర్థిక సంబంధమైన చర్యలద్వారా మాత్రమే దానినెదుర్కోవడం సాధ్యంకాదనీ కొన్ని రంగాలలో అదుపుదల, ఉత్పత్తిపెంపుదల కూడా దానికి అవసరమనీ ఆయన అన్నారు

దవ్యోల్బణాన్ని అరికట్టడానికి ప్రణాళికా సంఘం పెక్కు స్వల్పకాలిక చర్యలను సూచించినదని ఆయన అన్నారు ఈ సంవత్సరం ప్రభుత్వ వ్యయం 400 నుండి 500 కోట్ల రూపాయలవరకు పెగ్గించాలనే సూచన బడ్జెట్‌లో ఉన్నది

పరపతిసౌకర్యాన్ని బహుపరిమితం ప్రాతిపదికపై మాత్రమే లభ్యపరచాలి అని ఆయన అన్నారు

ఉత్పత్తి పెంపుదలకు పెక్కు దీర్ఘకాలిక చర్యలు పరిశీలనలో ఉన్నాయి వ్యవసాయంలోను పెక్కు ఎరువులవంటి మూలధార పరిశ్రమల రంగంలోను అధిక పెట్టుబడులను ఐదవ ప్రణాళిక ఉద్దేశిస్తున్నదని ఆయన అన్నారు

ప్రస్తుత ఆర్థికపరిస్థితులలో వనరులు పరిమితమైపోయినా, ప్రణాళిక అంతరించిపోకుండా, మాత్రం జరగనీయబోమనీ, అలాజరిగే పక్షంలో అరాజకం పంచిపోగలదనీ ఆర్థికవ్యవస్థ అదోగతిపాలు కాగలదనీ ఆయన అన్నారు

పరిస్థితి విధానపత్రాన్ని రూపొందించే సందర్భంలో దవ్యోల్బణాన్ని ప్లానింగ్ కమిషన్ దృష్టిలో ఉంచుకొన్నదనీ దవ్యోల్బణపరిస్థితి నివారణకు తగు జాగ్రత్త తీసుకొన్నదనీ ఆయన అన్నారు

దవ్యోల్బణ పరిస్థితి వెదుర్కోవాలన్న సమైక్య సంకల్పాన్ని పదర్శించవలసిందిగా ఆయన అందరికీ విజ్ఞప్తి చేశారు

ధరల పెరుగుదలపట్ల ప్రభుత్వ ఆందోళన

న్యూఢిల్లీ జూలై 31 యు ఎన్ ఐ)

1972-73వ సంవత్సరంలో లోటుదారి దవ్య విధానం తీవ్రరూపం తీసుకోవడం, ధరలు ఇంకా పెరుగుతూపోతూఉండడం పట్ల ప్రభుత్వం తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్టు ఆర్థికశాఖ సహాయమంత్రి కె ఆర్ గణేశ్ నేడురాజ్యసభలో చెప్పారు.

వ్యవసాయ వనరులకై అన్ని మంత్రిత్వ శాఖలను కోరినట్టు ఆయన చెప్పారు

నీటి తీరువా రేట్ల హెచ్చింపునకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ జూలై 31 పి టి.ఐ)

నీటి తీరువారేటు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్కరకం గాఉనా యనీ ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధికి అదనపు వనరులు సమకూర్చుకునేందుకు సమంగా ఉండే పద్ధతిలో ఆ రేట్లను పెంచవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్టు ఇరిగేషన్ శాఖ మంత్రి హర్‌గోవిందర్మ నేడు లోక్‌సభలో చెప్పారు

కౌలుదారులపై కఠిన చర్యలు

లోక్‌సభలో ఉభయుల సూచన

న్యూఢిల్లీ జూలై 31 యు ఎన్ ఐ

ఆహార పదార్థాలను కలి కియడమనే దుర్మార్గాన్ని అరికట్టడానికి కౌలుదారులు మరణ శిక్షతోసహా అత్యంత కఠిన శిక్షలు విధించాలని లోక్‌సభలో నేడు కాంగ్రెస్ సభ్యులు కోరారు

ధిల్లీలో నివగపిండిలో కేసరిదాల్ కలి గురించి సభలో చర్చకుదారాగా సంఘ వ్యతిరేక శక్తులను కోట్టాది పజల పాదాలతో దెంగాటమాడనీయరాదనీ ప్రభుత్వాన్ని వారు కోరారు

కౌలుదారులు బ్లాక్‌మార్కెటీర్లు అశక్తులు నిల్వదారులను ఎదుర్కోవడానికై దేశమంతటా "పరిమిత నియంత్రత్వం" అవసరమనీ ఈ సంఘ వ్యతిరేక శక్తులను పజలు ఎంతకాలం సహించగలరని శ్రీ కళిభూషణ్ అన్నారు

ఆసియా క్రీడోత్సవాలకై సికింద్రాబాద్‌లో బృహత్తర స్టేడియం

ఎం ఆర్ కృష్ణ ప్రకటన

హైదరాబాద్ జూలై 31 (పి టి ఐ)

ఆసియా క్రీడోత్సవాలు జరుపాలని కోరుతున్న నగరంలో హైదరాబాద్‌కూడా ఒకటనీ ఈ దృష్టిలోనే ఇక్కడ సికిందరాబాద్‌లో యాభై మీటరు ఎక్కరాల స్థలంలో బహుళ ప్రయోజన స్టేడియం నిర్మాణానికి రాష్ట్రపతి వి వి గిరి వచ్చే నెల 26వ తేదీన శంకుస్థాపన చేస్తారని రాష్ట్ర కిరణమంత్రి అధ్యక్షుడు శ్రీ ఎం ఆర్ కృష్ణ నేడు తెలియజేశారు

ఈ యాభై మీటరు ఎక్కరాల స్థలంలో ఒక బహుళ ప్రయోజన స్టేడియం నిర్మిస్తానని దాంచడం పెక్కు క్రీడామైదానాలు చిన్న స్టేడియములు ఉంటాయని ఫుట్‌బాల్ వాలిబాల్ హాకీ క్రికెట్ బాస్కెట్‌బాల్ మొదలగు ఆటలకు ఒక్కొక్క మైదానాని సేకరయమను ప్రత్యేకస్థానాని కేటాయించడలిసి వస్తోందని అయన వివరించారు

ఈ ఆట స్థలాల సమదాయ నిర్మాణానికి ఉదారేట్ అలస్యమయితే ఏదేపకూడా పట్టవచ్చునని ప్రానులు సిద్ధమైనాయనీ కేటాయించడలిన వచ్చే సంవత్సరం దీని కోసం తొలుత పదిలక్షల రూపాయలు వ్యయం చేసుందని కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ చేసు దనీ శ్రీ ఎం ఆర్ కృష్ణ చెప్పారు

వివిధ సైనికదళాలలోని క్రీడాకారులు రాయాలు సిపుణులు జరిపేందుకు పోటీలకు కూడా ఈసముదాయ ఉపయోగపడుతుందని కాబట్టి రక్షణశాఖ వారు కూడా కొంత సహాయం చేయవచ్చని అయన అభిప్రాయం వ్యక్తం చేశారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు చేపట్టాలన్న సంకల్పం విరమణ

డాక్టర్లకు నేరుగా వేతనం చెల్లించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు

(ఆంధ్రభూమి పతినిధి)
హైదరాబాద్ జూలై 31

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పంచాయతి సమితుల ఆధీనంలో నుండి తప్పించి ఆరోగ్య వైద్యశాఖల డైరెక్టర్ ఆధీనంలోకి తీసుకొనిరావాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం మార్చుకున్నది

ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వు పకారం ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రేపటినుండి ఆరోగ్య, వైద్యశాఖల డైరెక్టర్ ఆధీనంలోకి రావలసియుండెను కాని డాక్టర్ల వేతనాలెల్లింపు మినహా మిగతా అన్ని విషయాలు యథాపూర్వం కొనసాగించడానికి వీలుగా ఈ ఉత్తర్వులో ఇప్పుడు మార్పులు జేసారు.

పంచాయతీసమితి అధ్యక్షుని ఆమోదం గానీ బిడివో ఆమోదంగాని అవసరం లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని డాక్టర్లు తాముగానే ఇప్పుడు తమ జీతభత్యాలను నేరుగా పొందవచ్చునని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆరోగ్య వైద్యశాఖల డైరెక్టరుకు బదలీ జేస్తూ ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వులను పంచాయతిసమితులు అధ్యక్షులు శాసనసభ్యులు పంచాయత్‌రాజ్ శాఖల వ్యతిరేకించిన విషయం ఆంధ్రభూమి పాఠకులకు విదితమే

హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాద్ జిలాలోని పర్గి మాయార్ జగర్ రాజేంద్రనగర్, పంచాయతి సమితులలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఆరోగ్య వైద్యశాఖ రీపటినుండి స్వీకరించకుండా అపుదలచేసిన రాష్ట్ర హైకోర్టు నేడు ఉత్తర్వు జారీచేసింది

ఒకవైపు డాక్టర్లకూ పంచాయతిసమితి

(మిగతా 2వ పేజీలో)

రూపాయి విలువ 3 శాతం తగ్గుదల

న్యూఢిల్లీ జూలై 31 (యు ఎన్ ఐ)

1972-73వ సంవత్సరంలో రూపాయి విలువ 8 పాయింటు 8 శాతం పడిపోయిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి కె ఆర్ గణేశ్ నేడు రాజ్యసభలో చెప్పారు

గామికవర్గ వాడక వస్తువుల ధరల పకారం ఆలెక్కకట్టినట్టు ఆయన చెప్పారు

పరిశ్రమలకు మంజూరుఇచ్చే ప్రభుత్వ యంత్రాంగాలన్నీ ఒకేచోట ఏర్పాటు

నగరసభలో సి. సుబ్రహ్మణ్యం వెల్లడి

(ఆంధ్రభూమి పతినిధి)
హైదరాబాద్ జూలై 31

కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులను ముఖ్యంగా లఘు పరిశ్రమల రంగానికి చెందిన ప్రాజెక్టులను మంజూరు చేయడంగా సంబంధం ఉన్న వివిధ ప్రభుత్వయంత్రాంగాలను ఒకేచోటికి చేసుకు విస్తారు ప్రాజెక్టుల మంజూరీలో ఆలస్యాన్ని నివారించే నిమిత్తం ఈ ఏర్పాటు చేసారు ఇందుకు సంబంధించిన ఒక ప్రాథమిక నివేదికను రూపొందించారనీ కేంద్ర పారిశ్రామిక వృద్ధి శాఖమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ తెలియజేశారు

స్వయం ఉపాధికల్పన పథకాల క్రింద గ్రామ పరిశ్రమల రంగంలో ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక కర్మాగారాన్ని పారిశ్రమికాభివృద్ధి కేంద్రమంత్రి ఈ విషయం చెప్పారు

సున్నితమైన పరికరాలతో ఉపకరణాలతో పనిచేసే పరిశ్రమలు నడుపుటకు పోటీలు పిన్న మొత్తం

(మిగతా 2వ పేజీలో)

మారుతి కంపెనీ 4 కోట్ల డిపాజిట్ల సేకరణపై లోక్‌సభలో వాగ్వాదం

న్యూఢిల్లీ జూలై 31 పి టి ఐ, యు.ఎన్ ఐ

చిన్నకారు తయారు చేయడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కుమారుడు శ్రీ సంజయ్‌గాంధీ స్థాపించిన మారుతి కంపెనీ అనేక వ్యవహారాల గురించి పతిపక్ష సభ్యులు అధికారపక్ష సభ్యుల మధ్య ఆరోపణలు పత్యారోపణల పలితంగా లోక్‌సభలో నేడు సంచలన నిమిషాలేర్పడ్డాయి

మారుతి కంపెనీ నాలుగు కోట్ల రూపాయల డిపాజిట్లను ప్రధాన మంత్రి ఒకతీరు ఫలితంగా సేకరించినదా అని శ్రీ మధు లిమాయే ప్రశ్నించగా కాంగ్రెస్ సభ్యులు లిగ్గరగా అభ్యంతరాలు పకటించడం పారంభమైంది

కవ్వింపు ధోరణిలో ప్రశ్నవేసి సభ్యులను రెచ్చగొడితే సభ్యుని పసంగానికి ఇతరులు అంతరాయాలను నిరోధించవలసినదని సభాపతి స్పీకర్ శ్రీ జి ఎస్ ధిల్లాన్ అన్నారు

1972 మార్చి 31వ తేదీనాటి బ్యాలన్స్ షీట్ పకారం పెక్యూనియరీని రుణాలు మారుతి కంపెనీ తీసుకున్నట్టు ఎక్కడా లేదని కంపెనీ వ్యవహారాల శాఖ సహమంత్రి శ్రీ దేవ్ లత బరువా శ్రీ మధు లిమాయెకు అంతకుముందు తెలిపారు మంత్రి సమాధానంలో పూర్తి సమాధానం తెలియజేయలేదని శ్రీ లిమాయిపాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చి సభపట్ల కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం లేవదీసారు మంత్రి సమాధానంలో 16 నెలల కిత్రం నాటి సమాధానం తెలిపారు కాని, మారుతి కంపెనీ నాలుగు కోట్ల రూపాయల డిపాజిట్లు సేకరించినదా అనే ఆన్ ప్రశ్నకు ఏలాటి జవాబు చెప్పలేదని శ్రీ లిమాయి పేర్కొన్నారు

పశ్నోత్తరాల సమయంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్లను లేవనెత్తరాదని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు

దేశం ఏమయినా సరే మారుతికి పెనీపెనీ ఈగ వాలనివ్వకుండా అని శ్రీ పీలూ మోడీ ఆరోపణలు పత్యారోపణలు తీరుగా సాగుతున్న పుడు అన్నారు

'మారుతి అనేపదం పార్లమెంటరీ పదాలకు విరుద్ధమయినదని మీరు రూలింగ్ ఇవ్వండి ఇక అడుగేసి దూతీసుకుపోదాము అని శ్రీ ఎదురుదండావతే సీతారాం ఉద్దేశించారు అన్నారు

పభుత్వం నుండి సమాధానం రాబట్టడం లోసమే పశ్నోత్తరాలసమయం ఉద్దేశించినదనీ అటువంటప్పుడు శ్రీ లిమాయి పశ్నకు మంత్రి పూర్తి సమాధానం ఎందుకు తెలపరని శ్రీ హెచ్ ఎం పటేల్ పశ్నించారు

మున్ముందు ఏజెంటుగా పనిచేయుటకే ఈ డిపాజిట్లు కోట రూపాయల డిపాజిట్ల సేకరణలో అధికారదుర్వినియోగం జరగలేదా అనే పశ్నలు ఇవ్వకుండా మరి రెండుకోట్ల సూలు చేయండి అని శ్రీ మాయి పశ్నించడంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది

రైల్వేలలో షెడ్యూల్డ్ తరగతుల రిక్రూట్‌మెంట్, ప్రమోషన్లు

పరిస్థితిని మెరుగుపరచడానికి కొత్త చర్యలపై లోక్‌సభలో మంత్రి మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ జూలై 31 పి టి ఐ

రైల్వే ఉద్యోగాలలో షెడ్యూల్డుకులాల షెడ్యూలు తెగల అభ్యర్థుల రిక్రూట్‌మెంట్ ప్రమోషనుకు సంబంధించిన పరిస్థితిని మెరుగుపరచడానికి ఉద్దేశించినదని కొత్త చర్యలను రైల్వేల మంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా నేడు లోక్‌సభలో పకటించారు

ఈ విషయంపై సభలో జరిగిన పత్యేక చర్చకు సమాధానంగా మంత్రి ఈ కింది చర్యలను పకటించినపుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు

1 పతి రైల్వేమండలం పధాన కార్యాలయంలో సీనియర్ పర్సనల్ ఆఫీసరును యమి చర రైల్వేలోర్లలోని పత్యేక విభాగంలో చదువు డెగ్రీకలుగు షెడ్యూల్డుకులాలకు షెడ్యూలు తెగలకు చెందినవారుగా ఇద్దరు సంహాదారులను యమించడం

(2) మూడవతరగతి ఉద్యోగులు నుండి రెండవతరగతికి పమోషన్‌లో రిజర్వేషన్ కోటాలను నిర్ణయించడం

3) నేరుగా రిక్రూట్‌మెంట్ జరిగే ఉద్యోగాల విషయంలో వాటి పరీక్షల ఉత్తీర్ణులైన అందరికీ మౌఖిక పరీక్షా పద్ధతిని రద్దుచేసి పర్సనల్ ఇంటర్వ్యూ పద్ధతిని పవేశపెట్టడ

(4 మూడవ తరగతి ఉద్యోగులలో సెలక్షన్ గ్రేడు తప్ప ఇతర వాటికి పమోషన్‌లో రిజర్వేషన్ కోటా నిర్ణయ

(5) మూడవ తరగతి నుండి రెండవ తరగతికి పమోషన్‌లో పత్యేక కోటా అనే అంశాన్ని ఎత్తివేసి ప్రాతిపదికగా తీసుకోవడం

ఐదవ ప్రణాళికలో ఐదు ఎరువుల ఫ్యాక్టరీలు

సూత్రప్రాయంగా ప్రభుత్వ అంగీకారం

న్యూఢిల్లీ జూలై 31 పి టి ఐ)

ఐదవ ప్రణాళికలో పభుత్వ రంగంలో కొత్తగా ఐదు ఎరువు ఫ్యాక్టరీలు ఏర్పాటుకు కేంద్ర పభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్టు నేడు లోక్‌సభలో తెలిపారు

పతిపక్షాల బంద్‌లకు పతిఘటన

కాంగ్రెస్ వాదులకు ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ జూలై 31 (యు ఎన్ ఐ)

కాంగ్రెస్‌ను నాయకత్వాన్ని కించపరచడంలో పతిపక్షాలతో కలసి వ్యవహరిస్తున్నట్టుగా తలిసి సభ్యులపై "కలిసి క్రమశిక్షణ చర్యలు" గైకొనడం జరగగలదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు హెచ్చరిక చేసింది

పార్లమెంటులోను లాబీలోను కొందరు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు పార్టీని నాయకత్వాన్ని, బాధ్యతారహితంగా విమర్శిస్తు డడం తీవమైన విషయంగా కార్యవర్గం భావిస్తున్నది

కొన్ని నెలల్లోగా ఈ సమస్యనుకార్యవర్గం చర్చించినదనీ, అధోరణిని అణచివేయడానికి కఠినచర్యలు గైకొనాలని నిర్ణయించిందనీ నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు

పార్టీ యంత్రాంగంలోని లోపాలను గురించిన ఫిర్యాదులపై సభ్యులు రచ్చకెక్కడానికి మాత్రం పార్టీ అధ్యక్షుడు శ్రీ శంకరదయాళ్ శర్మ కేంద్ర పార్లమెంటరీబోర్డు దృష్టికి తీసుకురావాలని కార్యకర్తల సభ్యులలో అధిక సంఖ్యాకులు అభిప్రాయపడ్డారు

పంచాంగం

బుధవారం, ఆగస్టు 1

స్వస్తిశ్రీ చాంద్రమాన సమాదివాన సంవత్సర శ్రావణ శుక్లతదియ సాయంత్రం గం. 4-38 నిం॥ వరకు తర్వాత చవితి పుబ్బ రాత్రి గం 1-24 నిం॥ వరకు తర్వాత ఉత్తర వర్జ్యం ఉదయం గం. 10-09 నిం॥ నుండి గం. 11-41 నిం॥ వరకు

దినమంతయు సర్వసాధారణముగా శుభము

ఉదయము కొత్త వ్యాపారముల పారంభమునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్కెట్కులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ గృహప్రవేశ మంతు మార్పులకూ బంధు మిత్రుల నుండి సహాయ పేషకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత నాట్య, కళల చిత్ర రంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్కెట్కులేషన్‌కూ బహిరంగసభలకూ శుభము.

వ్యాపార రంగం; వెండిబంగారములు, యథాతథముగా నుండును. నూనెలు, నూనె గింజలు, పతి, జనపనార స్థాకులు, షేర్ల ధర హెచ్చును.

ఆంధ్రభూమి

బుధవారం 1, ఆగస్టు 1973

సఫల, విఫల, ద్వంద్వాతీత చర్చలు

రావల్పిండి చర్చల పర్యవసానమేమిటి:- అవి విఫలమైనట్లు ఎవరూ భావించకూడదన్నారు శ్రీ హక్సార్:- వాయిదా పడ్డాయట:- అంతే:- చర్చలలో మొదటి మట్టం ముగిసిందట:- రెండవ మట్టం త్వరలోనే ఆరంభమవుతుంది:- యీసారి సమావేశ స్థలం ఢిల్లీ:- ప్రతిష్టంభన ఏర్పడిందనేది స్పష్టంగా తెలుస్తున్నది:- ప్రతిష్టంభనకూ, వైఫల్యానికీ తేడా ఏమిటి:- చిన్నప్రశ్న వేసినా శ్రీహక్సార్ దాటు రావల్పిండిలో విసుక్కున్నారు:- "అతి తెలివి జవాబు లిచ్చారు." చర్చలు ఊబిలో దిగబడ్డాయని తెలిశాక, సైతం "సఫలమవుతాయనిఆశిస్తున్నాను." అన్నారు:- "ప్రతిష్టంభనవచ్చిందిగదా?"- అని ప్రశ్నిస్తే, "నేను ఆశిస్తూంటే, ప్రతిష్టంభన ప్రసక్తి ఎలా వస్తుంది?" అని తిరుగు ప్రశ్న వేశారు:- మాటలగారడీ:- అంతకు మించినవా మరేంలేదు:- "ఇక్కడ మేము ఉండడం ప్రయోజనకరం అన్నంత వరకూ యిక్కడ ఉంటాము." అన్నారు:- అది తదివారం సంగతి:- మర్నాడు శ్రీ హక్సార్‌గారు శ్రీభుట్టోగారిని కలుసుకున్నారు:- నిన్న సాయంత్రం ఢిల్లీ వచ్చేశారు:- రావల్పిండి మకామ్ ప్రయోజనం తీరిపోయినట్లేకదా?

రెండవ ఘట్టం యీ నెల 18వ తేదీన ఢిల్లీలో ప్రారంభమవుతుంది:- ఎన్నిసార్లు చర్చించినా, ఎంతకాలం చర్చించినా, ఫలితం ఒకటే:- పాకిస్తాన్ వైఖరి—అనగా భుట్టోగారి వైఖరి—మారాలి:- లేదా, బాంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజీబురిరహమాన్‌గారు మారాలి - ఉభయులలోనూ ఎవరో ఒకరు దిగి వచ్చేవరకూ పరిస్థితి యింతే:- రెండే రెండు ముఖ్యాంశాలపైన చర్చలు విఫలమైనాయి:- పాక్ యుద్ధఖైదీలను [195 మందినే అనుగాక] యుద్ధనేరాలకు విచారణ జేసే కార్యక్రమాన్ని షేక్ ముజీబురిరహమాన్ వదులుకోవాలి:- బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీయులను"—అనగా బెంగాలీలు కాని ఒక తెగవారిని— బాంగ్లాదేశ్ నుండి పాకిస్తాన్‌కు తరలించడమనే సమస్యను షేక్ ముజీబురిరహమాన్ మర్చిపోవాలి:- ఆ ప్రసక్తి తీసుకురాకూడదు:- యీ రెండు షరతులకూ అంగీకరిస్తే, తక్కినవి పరిష్కరించుకునే మార్గం చూడవచ్చునని పాక్ ప్రతినిధివర్గం ఖచ్చితంగా చెప్పేసింది:- అంటే శ్రీ భుట్టోగారు చెప్పేశారు:- రెండు ముఖ్యాంశాల విషయంలోనే పాకిస్తాన్ మొండికెత్తి కూర్చుంటే యిక చేసేదేముంది:- సమస్య మొదటి కొచ్చింది:- ఇండియా—బాంగ్లాదేశ్ ఉమ్మడి ప్రకటనను పాకిస్తాన్ పూర్తిగా తిరస్కరించినట్లే కదా:- యుద్ధఖైదీల విచారణ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదనీ, రెండు మాటలు లేవనీ పాక్ ప్రతినిధివర్గం స్పష్టంచేసింది:- "విచారణకు ముందు స్వసి చెప్పండి - అలాగే బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీల తరలింపు ఆలోచన వదులుకోండి:- ఆ తరవాత మాటాడండి"- అదీ పాక్ ప్రతినిధివర్గం ధోరణి:

ఐనప్పటికీ చర్చలు విఫలం కాలేదంటున్నారు శ్రీ హక్సార్:- ఆయనగారి వాదన యిది:- "బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీయులను తీసుకోవడానికి పాకిస్తాన్ అభ్యంతరం చెప్పడం లేదు:- ఎటొచ్చీ, ఎందర్ని తీసుకోవాలో, అసలు బాంగ్లాలోని పాకిస్తానీయులంటే నిర్వచనం ఏమిటో, ఏ సూత్రాలను ఆధారం చేసుకుని నిర్వచనం చెయ్యాలో,- వీటన్నింటిపైనా చర్చలు జరిపి, అంగీకారాలకు రావలసి ఉంటుందని మాత్రమే పాక్ ప్రతినిధివర్గంవారుఅన్నారు:- కాబటి చర్చలు ఒక ఘట్టం దగ్గరకొచ్చి నిలిచాయిగాని, విఫలం కాలేదు"— దీన్నే అతిగడుసుతనం అంటారు:- "అవ్వ పేరే మునలమ్మ" సామెతగా ఉంది వ్యవహారం:- బాంగ్లాదేశ్‌లోని పాకిస్తానీయులను తీసుకోవడానికి నూటికి నూరాకరించకుండా చక్కని మడత పేచీలు వేశారు పాక్‌పాలకులు:- ముజిబురిరహమాన్ షరతు ప్రకారం, 2 లక్షల 40 వేల మందిని బాంగ్లాదేశ్ నుండి పాకిస్తాన్ తరలించాలి:- అంతగా కావలిస్తే, కేవలం మానవతా వాదం దృష్టితో నాలుగైదు వేల మందికి పాకిస్తాన్‌లో ఆశ్రయమివ్వడానికి అభ్యంతరం లేదన్నారు పాక్ పాలకులు:- ఆ పైన బొత్తిగా కుదరదన్నారు:- పైగా అలా తీసుకునేవారి సంఖ్యనూ పాకిస్తానీయులంటే ఎవరో, నిర్ధారించే అధికారం భుట్టోగారికి తప్ప మరెవరికీ లేదన్నారు:- అంటే ముజీబ్ షరతును తిరస్కరించినట్లేకదా:- సమస్యనూ భుట్టోగారి దయాధర్మాలకు విడిచిపెట్టాలి:- ఇండియా-బాంగ్లాదేశ్ ఉమ్మడి ప్రతిపాదనలో యీ జనాభా పరటాయింపు అతి ముఖ్యమైనది:- అది శాస్త్రోక్తంగా తేలిపోనట్లేకదా:- హక్సార్‌గారు "మనిషొని మారెడుకాయ" కబుర్లు ఎన్ని చెప్పినా, యథార్థం కాదనడం ఎలా:- ఇంక పాకిస్తాన్‌లోని బాంగ్లాదేశీయులను భుట్టోగారు తనకు తోచినప్పుడు తనకు తోచిన పద్ధతిలో పంపించి వేస్తారు:- ఆ విషయంలో కూడా ఆయనను ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదు - ఇంత స్పష్టంగా అన్నీ తేలిపోయాక, రావల్పిండి చర్చలు విఫలమైనట్లు ఎవరూ భావించరాదంటున్నారు హక్సార్.

నిజానికి ఆ రెండు సమస్యలతోనూ ప్రత్యక్షంగా మనకు ఎటువంటి సంబంధమూ లేదు:- యుద్ధనేరస్థులపై విచారణ జరిగినా, మానినా, మనకెమిటి?— వాళ్ళను ముజీబ్‌గారు శిక్షించినా, విడిచిపెట్టినా, మనకొకటే:- బాంగ్లాదేశ్ పాకిస్తానీయుల గొడవ కూడా అంతే:- వాళ్ళు బాంగ్లాదేశ్‌లో ఉన్నా, పాకిస్తాన్ తరలి వెళ్ళినా, మనకు ఒరిగేది ఏదీలేదు:- ఐతే,రెండు సమస్యల విషయంలోనూ నిర్ణయాలలో మనకు ఎటువంటి స్వతంత్రమూ లేదు;- సమస్తమూ ముజీబ్‌గారిమీద ఆధారపడి ఉంది:- యుద్ధనేరాల విచారణ జరిగి తీరాలంటున్నారాయన:- బాంగ్లా పాకిస్తానీయుల్ని పాకిస్తాన్ తరలించి తీరాలంటున్నారు:- వీల్లేదంటున్నారు భుట్టో:- ఇదరి మధ్యా పడి మన ప్రభుత్వం నలిగిపోతున్నది:- ప్రతిష్టంభన ఎంతకాలం ఉన్నా, ముజీబ్‌కి నష్టం లేదు, భుట్టోకి అంతకంటే నష్టం లేదు:- నష్టం మన దేశానికే:- 90 వేల మంది పాక్ యుద్ధఖైదీలు మన దేశంలో నిర్బంధంలో ఉన్నారు:- వాళ్ళ పోషణ భారం తక్కిన బాధ్యతలు మనవేగాని ముజీబ్‌గారివికావు:- వాళ్ళను స్వదేశం రప్పించుకోవాలనే ఆతృతి భుట్టోగారికి బొత్తిగా లేదు:- వాళ్ళు ఆయనకు సమస్య కానేకాదు:- పైగా, వాళ్ళు ఇక్కడుంటేనే ఇండియా వ్యతిరేక ప్రచారానికి అనువుగా ఉంటుంది:- అంతర్జాతీయంగా తిట్లూ చీవాట్లూ, విమర్శలూ మనమే భరిస్తున్నాము:- యీ విషయంలో ముజీబ్‌గారిని పల్లెత్తుమాట ఎవరూ అనడంలేదు:- ఏ విధంగా చూసినా నష్టపడుతున్నది ఎవరు:- మనమేకదా:- 1971 యుద్ధంలో మన సైనికులు రక్తం ధారపోసి ఆక్రమించుకున్న పాక్ భూభాగాలన్నింటినీ తిరిగి మన ప్రభుత్వం పాకిస్తాన్‌కు యిచ్చేసింది:- భుట్టోతో బేరమాడడానికి మనకు మిగిలిందేమిటి:- పైగా మన ప్రభుత్వం ప్రస్తుతం దేశంలో సవాలక్ష యిబ్బందులలో చిక్కుకుంది:- అంచేత భుట్టో మరింత మొండికెత్తుతాడు:- పోగా యుద్ధనేరస్థుల్ని విచారించి తీరాలనే సంకల్పం షేక్ ముజీబ్‌గారికి నిజంగా లేదు:- ఉంటే, యింతకాలం జాప్యం ఎందుకు చేస్తారు:- అలా బెదిరించి భుట్టోను జనాభా పరటాయింపు విషయంలోనూ మరికొన్నిట్లోనూ లొంగదీయాలని ముజీబ్ వ్యూహం:- ముజీబ్‌ను బెదిరించి, ఎలాగైనా ప్రత్యక్ష చర్చలకు అంగీకరింపచెయ్యాలని భుట్టో ప్రయత్నం:- ఐరువుబాధ్యతలన్నీ మనవి, తగాయిదాలూ, అంతిమ నిర్ణయాలూ, అన్నీ వాళ్ళవి:- ఇలా ఎంతకాలం మనం నగిలిపోవాలో తెలియదు.

తెలంగాణా కాలేజీల్లో ఆంధ్ర విద్యార్థుల ప్రవేశానికి వ్యతిరేకత

స్థానికుల అవకాశాలుహరించరాదని వైస్‌చాన్సలర్‌కు విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 31

తెలంగాణా ప్రాంతంలోని ప్రాంతీయ వృత్తి విద్యాకళాశాలలో ఆంధ్ర ప్రాంత విద్యార్థులకు ప్రవేశం లభించకుండా స్థానిక నియామవిశ్వవిద్యాలయంలో తెలంగాణేతరులను నియమించినా పరిశీలించాలని ఉంటాయని ఈ ప్రాంతపు విద్యార్థి నాయకులు హెచ్చరించారు.

తెలంగాణా జిల్లాలు ఇంటర్‌నగరాలకు చెందిన దాదాపు వందమంది విద్యార్థి నాయకులు వైస్‌చాన్సలర్ శ్రీ ఎన్ సంజీవరెడ్డికి ఈ విషయమై ఒక మెమొరాండం సమర్పించారు తెలంగాణా విద్యార్థి కార్యాచరణసమితి కన్వీనర్ శ్రీ ఎన్ యాదవ రెడ్డి నాయకత్వాన శ్రీయుతులు మాదవ రావు జాంబుల్ రెడ్డి నరసింహరావు మోహనరెడ్డి భీమార్జునరెడ్డి జి కుమార్, జస్వంతరెడ్డితో కూడిన ప్రతినిధివర్గం నేడు ఈ మెమొరాండం సమర్పించారు.

రాష్ట్రప్రభుత్వం ఒకటి రెండులు లొంగ ఈ ప్రాంతపు సాంకేతిక వృత్తి విద్యాకళాశాలలో ఆంధ్ర విద్యార్థులకు ప్రవేశం కల్పించరాదని యూనివర్సిటీలోని పదవులలో తెలంగాణేతరులను నియమించరాదని వారు వైస్‌చాన్సలర్‌ను కోరారు

ఈసారి కూడా విద్యా, ఉద్యోగాల విషయంలో తెలంగాణా ప్రాంతీయులకు అన్యాయం జరిగిపట్టయితే తిరిగి ఆందోళన చేయకతప్పదని మెమొరాండంలో హెచ్చరించారు.

ఉస్మానియా సెనేట్ ఎన్నికలు

మొదటిలెక్కింపులో 8మంది ఎన్నికైనట్లు ప్రకటన

హైదరాబాద్, జూలై 31 (యు ఎన్ ఐ)

ఉస్మానియాయూనివర్సిటి సెనేట్ ఎన్నికలలో ఎనిమిదిమంది అభ్యర్థులు మొదటి లెక్కింపులో ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు

పట్టభద్రుల నియోజకవర్గనుండి ఇరవై సెనేట్ స్థానాలకు మొత్తం 82మంది అభ్యర్థులు పోటీచేశారు. ఈనెల 26వతేదీన జరిగిన ఎన్నికల వోట్లమొదటి లెక్కింపు నేడు పూర్తయినది.

మొదటి లెక్కింపులో ఎన్నికైన అభ్యర్థులు పేర్లు: డాక్టర్ ఎ. గోపాలకృష్ణ, శ్రీ కె నిరంజన్ రెడ్డి శ్రీ వి. శ్రీనివాసరావు శ్రీ కె జయశంకర్, శ్రీ పి విశ్వనాథం, శ్రీ డి. సురేందర్‌రావు శ్రీ ఎ నరసింహారెడ్డి, శ్రీ సి మాధుసూదనరెడ్డి

శ్రీ ఎ చక్రపాణి రెండవ లెక్కింపులో ఎన్నికైనట్లు ప్రకటించారు.

లక్షా అరవైవేల టన్నుల న్యూస్ ప్రింట్ ఈ యేడాది దిగుమతి

న్యూఢిల్లీ, జూలై 31 (పి.టి.ఐ)

వర్తమాన సంవత్సరంలో విదేశాల నుండి 88కోట రూపాయల ఖర్చుతో 160వేల టన్నుల న్యూస్‌ప్రింట్‌ను దిగుమతి చేస్తున్నట్టు నేడు రాజ్యసభలో తెలియజేసారు

కెనడా, స్కాండినేవియా బంగ్లాదేశ్ సోవియట్ యూనియన్, పోలెండ్ చెకోస్లావాకియా తూర్పుజర్మనీల నుండిఈ న్యూస్ ప్రింట్ తెప్పిస్తారు

వాణిజ్య ఉపమంత్రి శ్రీ ఎ. సి జార్జి ఈ వివరాలు తెలియజేశారు

బొంబాయిలోని పలుప్రాంతాల్లో దుకాణదారులతో ప్రజల ఘర్షణ

తక్కువధరకు చక్కెర, నూనెలు అమ్మించిన సంఘటన

బొంబాయి జూలై 31 (యు ఎన్ ఐ పి టి ఐ)

నిత్యావసర వస్తువులకు తీవ్ర కొరత నెలకొనడంతో అగ్రహావేశులైన ప్రజలు, దుకాణదారులకు మధ్య నగరంలోని వివిధ ప్రాంతాలలో నిన్న, నేడు సంఘర్షణలు జరిగాయి

ధరల పెరుగుదల వ్యతిరేకోద్యమం నేడు ప్రజలకూ పోలీసులకు మధ్య సంఘర్షణ రూపం ధరించింది

ఉత్తర బొంబాయిలోని శుర్లా వద్ద జన సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించినట్టు అనధికార వర్గాలంటున్నారు తెప్పారు

తగ్గింపుధరలపై చక్కెర, నూనెలు అమ్మ నిరాకరించిన దుకాణాలపై ఆగ్రహావేశులైన ప్రజలు రాళ్ళు రువ్వారు

నిర్ణీత ధర 8 రూపాయల 70 పైసలు ఉండగా కిలో ఒక్కంటికి 2 రూపాయల కొప్పునే అంటంతంగా పలు దుకాణాలలో చక్కెర అమ్మించినట్టు పోలీసులు తెప్పారు

తగ్గింపుధరలపై నిత్యావసర వస్తువులను అమ్మాలని ముఖ్యమైన ఐదారులో తిరుగుతూ వలంటీర్లు తెప్పారు దానికి నిరాకరించిన దుకాణాలను లూటీచేసిన సందర్భాలుకూడా ఉన్నాయి

1968వ సంవత్సరంలోని ధరలకు ఆ వస్తువులు అమ్మాలని కోరుతూ వివిధ ప్రాంతాలలో శివసేన కార్యకర్తలు ఊరేగింపు జరిపిన పలితంగా నగరంలోని పలుచోటులలోనూ కల దుకాణదారులు తమ దుకాణాలను మూసివేసుకున్నట్టు తెలిసింది.

గత ఆదివారం నాడు నగరంలోని వివిధ ప్రాంతాలలో మాంసం దుకాణాల వద్ద ప్రదర్శనలు జరిపి కిలో 11 రూపాయలు దర కల మాంసాన్ని 7 రూపాయలకు అమ్మించారు

పోలీసులను నియోగించి రక్షణ కల్పిస్తామని దుకాణదారులకు మహారాష్ట్ర హోమ్ మంత్రి పాటిల్ ఇచ్చారు అయినా శివసేన కార్యకర్తలు ప్రదర్శనలతో దుకాణాలను మూసివేసుకో వలసి వచ్చినట్టు ధాన్యం వరకులు కిరాణా వరకుల సంఘ ప్రతినిధి ఒకరు తెప్పారు

వర్తకుల ప్రకటన

పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి తగు రక్షణ కల్పించకపోతే నిరవధికంగా దుకాణాలు మూసివేయగలమని ధాన్యం వరకులు కిరాణా వరకుల సంఘం నేడు హెచ్చరించింది

నక్సలైట్లపై నిందవేసి సొమ్ము కాజేసిన పోలీస్ కానిస్టేబుల్

కొత్తగూడెం జూలై 31 (పి టి ఐ)

నక్సలైట్లు తనను కొట్టి దారి దోపిడీ చేశారనీ, సబ్ ఇన్స్పెక్టర్‌కు ఇవ్వడానికి తీసుకొనివెడుతున్న వేతనం సొమ్మును లాక్కొని తీసుకున్నారని లోగడనమోదైన పోలీస్ కానిస్టేబుల్ ఇప్పుడు తనవిషయంలో దర్యాప్తు పారంభంకాగానే, ఈ సొమ్మును తానే కాజేసానని స్థానిక డి ఎస్ పి. ఎదుట ఒప్పుకున్నాడని తెలిసినది.

భారత-పాక్ చర్చలు

(1వ పేజీ తరువాయి)

కొందరిపై విచారణకు బంగ్లాదేశ్ సంకల్పించడం. దానికి పతిపక్షంగా, 1971 యుద్ధకాలంలోను అనిమ్మట దేశ ద్రోహం, విధ్వంసక చర్యలు జరిపారనే ఆరోపణపై 208 మంది బెంగాలీలను విచారించనున్నట్టు పాకిస్తాన్ పకటించడం, బంగ్లాదేశ్‌లోని బీహారీ ముస్లిమ్‌లలో ఎందరిని పాకిస్తాన్ స్వీకరిస్తుందనే విషయంలో సమంజసమైన పరిష్కారానికి 8 రోజులుగా భారత పాక్ అధికారులు సుదీర్ఘంగా చర్చలు జరిపారు

ఈసమస్యలపై బంగ్లాదేశ్‌ను సంప్రదించి భారతదేశం తనవైఖరిని యాచించుకోవలసి ఉన్నది అందువలనే మరో పర్యాయం భారత పాక్ అధికారులు ఢిల్లీలో కలుసుకొని చర్చలు జరపడం మంచిదని భారత దేశం అభిపాయపడినది

ఉభయ పక్షాల వారు తమతమ హక్కులకు భంగం కలుగని రీతిలో యుద్ధఖైదీల విచారణను పక్షపాతానికి వాయిదా వేయాలనే సూచన రావల్పిండిచర్చలలో వచ్చింది

"చర్చలు అత్యంత ప్రయోజనకరం"

రావల్పిండిలో సుదీర్ఘంగా జరిగిన చర్చలు "అత్యంత ప్రయోజనకరమైనవని" ఉభయ పక్షాలవారు అంగీకరించారు.

సమస్యలను పరిష్కరించాలనే కాంక్షతో "అన్ని పక్షాల" వ్యవహరించే పక్షంలో రానున్న ఢిల్లీ చర్చలు సఫలం కాగలవనే తాను ఆశిస్తున్నట్టు పాక్ విదేశాంగ శాఖ కార్యదర్శి ఆగాషాహి అన్నారు

ఢిల్లీ చర్చలు నిర్ణయాత్మకమైనవి కాగలవని ఆశిస్తున్నట్టు రావల్పిండి నుండి ఇక్కడికి తిరిగి వచ్చిన తర్వాత ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ హక్సార్ అన్నారు

"పూర్తిగా అబద్ధం" అని భారతదేశం స్పష్టీకరిస్తుండగా, బంగ్లాదేశ్‌కు బకాయిల సమితిలో సభ్యత్వం సమస్యను చర్చలలో భారతదేశం ప్రస్తావించినట్టు ఆగా షాహీ ఎందుకు చెప్పారనేపరిశీలకులకు ఊహాతీతంగా ఉన్నది.

"తగినసమయం వచ్చినప్పుడు" బకాయిల సమితిలో బంగ్లాదేశ్ పాతినిధ్యాన్ని బలపరచడానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉన్నదనీ, అయితే ముందుగా పాక్ యుద్ధఖైదీల పరటాయింపు పూర్తి కావాలనీ యుద్ధనేరాలపై విచారణను వదలకోవాలనీ భారతదేశానికి తెలిపామనీకూడా ఆగా షాహీ అన్నారు

బకాయిల సమితిలో బంగ్లాదేశ్ పాతినిధ్య విషయంలో పాకిస్తాన్‌వాదాన్ని బలపరచిన దేశాలు కొన్ని హామీలిచ్చి ఉన్నాయనీ, దీనికిసంబంధించిన బకాయిల సమితి తీర్మానాన్ని భారత బంగ్లాదేశ్‌లు పూర్తిగా అమలుజరిపినప్పుడే అసమన్వయాన్ను పసాయించవచ్చునని కూడా ఆగాషాహీ అన్నారు ఆ విధంగా తమను బలపరచినదేశాలే చెబుతాయని ఆయన పత్యేకించి పేర్కొన్నారు

యుద్ధనేరాల విచారణపై రాజీ సూత్రం

బంగ్లాదేశ్‌ను తాము గురించిన తదుపరి ఆ దేశంతో తాము చర్చలు జరిపేవరకు, యుద్ధనేరాలపై బంగ్లాదేశ్ విచారించదలచిన శిక్షలను మాత్రం భారతదేశంలోనే అంచాలనే రాజీ సూత్రం రూపొందినదని ఆగా షాహీ అన్నారు

"పరిష్కారాతీతంగా మొదటకనిపించిన ఆ చిక్కునుండి ఆ విధంగా మేము బయటపడ్డాం" అని ఆగాషాహీ భారతీయ పతికారులతో అన్నారు

ఉభయ పతినిధివర్గాలు నేడు ఉదయం రావల్పిండిలో కొద్దిసేపు సమావేశమై ఢిల్లీ చర్చలకు తేదీ నిర్ణయించారు.

భారత పతినిధివర్గం నేడు మధ్యాహ్నం రావల్పిండి నుండి ఢిల్లీకి బయలుదేరేముందు పాక్ విదేశాంగశాఖ సహాయమంత్రి తదితర పాక్ పతినిధులు శ్రీ హక్సార్‌ను ఆయన బసచేసిన గదిలో కలుసుకొని సుమారుగంటసేపు గడిపారు

సంయుక్త ప్రకటన

సంయుక్త పకటనలో అధికారాలంచనాలకు అనుగుణంగాఉభయ పతినిధివర్గాల నాయకుల పేరు చర్చలు జరిగిన తేదీను భారత పతినిధివర్గ నాయకుడు శ్రీ హక్సార్ పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టోను, 27 30 తేదిలనాడు కలుసుకొన్న విషయం పేర్కొన్నవిమ్మట చర్చలను గురించి యిలా వివరించింది -

పరస్పరావగాహన యుతమైన రీతిలో సాగిన చర్చలలో, ఉభయపక్షాలవారు కీలకం పర్యాయం 1972 ఆగస్టులో ఢిల్లీలో కలుసుకొన్న తదుపరి సిమా ఒప్పందం అమలులో సాధించిన పురోగతిని సింహావలోకనం చేశారు. ఉపఖండంలో శాంతిని నెలకొల్పే విషయంలో, గత ఏప్రిల్ 17 భారత-బంగ్లాదేశ్ సంయుక్త పకటనలో ప్రస్తావితమైన యుద్ధఖైదీలు సివిలియన్లు వారివారి స్వస్థలాలకు వెళ్ళడం మానవతా సమస్యలపై ఉభయ పతినిధివర్గాలు చర్చించినవి

ఈ చర్చల సందర్భంలో కొన్ని సమస్యలు ఉత్పన్నమైనవి ఉభయపక్షాల వారు అవి మరికొంత పరిశీలించడం అవసరం అందువేత ఆగస్టు 13న ఢిల్లీలో ఈ చర్చలు తిరిగి కొనసాగించాలని అంగీకరించడం జరిగింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

(1వ పేజీ తరువాయి)

అర్థశతాబ్దికి మధ్య మరోవైపు డాక్టర్లకు విడిదోళ్ళ మధ్య చిన్నచిన్న పనయాలపై సంఘర్షణలు ఎత్తుతున్నాయనీ, దీని వల్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పని సక్రమంగా సాగకుండా ఉన్నదనీ ప్రభుత్వం అభిప్రాయపడింది

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్వహణ పద్ధతి పునర్వ్యవస్థీకరణ, గ్రామీణ ప్రజలకు ఇంతకంటె ఉత్తమమయిన రీతిలో వైద్య సౌకర్యాలు సమకూర్చడం ఈ రెండు లక్ష్యాలసాధనకి ఈ కేంద్రాలను స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించి ప్రభుత్వం ఈ మేరకు జూన్ 19వతేదీన ఒకఉత్తర్వు జారీచేసింది

అయితే పర్గి, హయాత్‌నగర్, రాజేంద్రనగర్ పంచాయతీ సమితుల పక్షాన దాలయిన రజి పిటిషన్‌ను పురస్కరించుకొని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె మాదవరెడ్డి నేడు ఈ ఉత్తర్వు అమలును ఆపుదలచేస్తూ సే ఉత్తర్వు జారీచేసారు.

ఈనెల 20వ తేదీన గవర్నరు సంహాదారు సి కె రావు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వ్యాయశాఖ పంచాయతీరాజ్ శాఖల కార్యదర్శులు ఈ ఉత్తర్వు పట్ల విరుద్ధంగా ఉన్నదని చెప్పినా ఆరోగ్యశాఖ కార్యదర్శి పటుపల మూలంగా ఈ ఉత్తర్వు రద్దుకు నిర్ణయం గెకొనలేకపోయారనీ ఈ పంచాయతి సమితులపక్షాన దాలలు చేసిన పిటిషన్‌లో వివరించారు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి జిల్లా పరిషత్తుల చట్టం క్రింద ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడం జరిగిందనీ ఈ కేంద్రాలు ఆస్తి అంతా పంచాయతి సమితులదేనని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తీసుకోవడమంటే రాజ్యాంగంలోని 31వ అర్టికల్‌కు వ్యతిరేకంగా యీ అసులను స్వాధీనం చేసుకోవడమేననీ, నష్టపరిహారం లేకుండా అసిని స్వాధీనము చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమనీ ఈ పిటిషన్‌లో వాదించారు.

సుబ్రహ్మణ్యం వెళ్లడి

(1వ పేజీ తరువాయి)

కొన వస్తువులను తక్కువగా గుంటో తయారు చేసారు. ఏదైనా ఒక పరిశ్రమను స్థాపించాలంటే పది పభుత్వ సంస్థలతూ తిరగవలసి రావడమే పరిశ్రమల అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఇలా అనేక కార్యాలయాలకు తిరిగి మంజూరు తెచ్చుకోవడంలో నెలలో, సంవత్సరాలలో గడచి పోతుంటాయనీ, ఇది పారిశ్రామికులకు నిరాశా నిస్పృహలు కలిగిస్తుందని ఆయన అన్నారు. పారిశ్రామిక రంగంలో వైపల్యాలను నివారించడానికి పదేశాలం వంటున పారిశ్రామికాభివృద్ధిని పాధించడానికిగాను ఒక క్రమబద్ధమైన పద్ధతి అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు లఘుపరిశ్రమల రంగంలో ఉత్పత్తి చేసే వస్తువులు త్వరగా అమ్ముడు పోవడానికిగాను వాటిని సమాజీకరించాలని ఆయన అన్నారు ఐ.ఎన్.టి.యు.సి సంస్థ ద్వారా ఈ సమాజీకరణ జరగాలని ఆయన సూచించారు వృత్తి అనుభవం కలిగిన మానేజరను నియమించుకున్న దరిమిలా పభుత్వ రంగంలోని సంస్థలు ఈ నాడు పైవేట్ రంగానికి మార్గదర్శకమవుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు.

సమావేశానికి గవర్నర్ సంహాదారు శ్రీ హెచ్ సి సరీన్ అధ్యక్షత వహించారు లఘు పరిశ్రమల్ని ఏర్పాటు చేసే విషయంలో పూర్తి అధికారాలను జిల్లాస్థాయి అధికారులకు ఇచ్చివేసినట్లు శ్రీ సరీన్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు. కొన్ని బ్యాంకులు కూడా తమ జిల్లా శాలలకు ఇదే విధంగా అధికారులు ఇచ్చాయనీ ఈ విషయంలో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాను ఒక ఉదాహరణగా పేర్కొన వచ్చునని ఆయన అన్నారు

పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర బాదర్ మాట్లాడుతూ, స్వయం ఉపాధి కల్పన పథకాలను ఈ యేడాది జిల్లాలకు విస్తరింప జేసున్నట్టు తెలియ జేసారు మొత్తం 10,700 దరఖాస్తులు రాగా అందులో 10,500 దరఖాస్తులు జిల్లాలను డి వచ్చినవనీ ఆయన తెప్పారు. ఇందులో 4800 పరిశ్రమలు మంజూరి వనీ, వచ్చే కొన్ని నెలలోనూ ఇవి రూపు దాల్చగలవనీ శ్రీ బాదర్ తెప్పారు.

ఈప్యాక్టరీ "చక్రధీప్" పక్షాన శ్రీ వి. కె చక్రపాణి ఆహ్వానితులకు స్వాగతం తెప్పారు గగనమహల్ పాంతంలోని కొందరు మిత్రులకిలసి ఈ కర్మాగారాన్ని ఏర్పాటు చేసుకున్నారనీ పస్తుతానికి ఇక్కడున్న పరిశ్రమలకు తావలసిన సరకును మాత్రమే తాము సరఫరా చేసామనీ కొంతకాలమైన తర్వాత సునిశిత యంత్రాలకు సంబంధించిన స్క్రూలు మొదలైనవి తయారు చేస్తామని ఆయన తెప్పారు.

ప్యాక్టరీ భాగస్వామి శ్రీ విశ్వస్వరూప్ వందన సమర్పణ చేసారు

నల్లకుంటలో ఏర్పాటైన మరో పరిశ్రమ ఆర్.టి.సి కుకూడా కేంద్రమంత్రి నేడు ప్రారంభోత్సవం చేసారు.

విదేశాలనుండి ఎక్కువ న్యూస్ ప్రింట్ వచ్చే అవకాశాలు మృగ్యం

ఐ ఇ ఎన్. ఎస్. ప్రతినిధివర్గ నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 31 (యు.ఎన్.ఐ)

దేశంలో న్యూస్ ప్రింట్‌కు తీవ్రమైన కొరత ఏర్పడిన దృష్ట్యా విదేశాలనుండి అదనంగా న్యూస్ ప్రింట్ తీసుకురావడానికిగాను వెళ్లిన ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటి ప్రతినిధివర్గం రిక్త హస్తాలతో తిరిగివచ్చారు

ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటి అధ్యక్షుడు శ్రీ కె నరేంద్ర నాయకత్వంలో ఏడు ప్రతినిధివర్గం విదేశాలకు వెళ్లివచ్చారు తాము కెనడాలో ఇండిగా పతి సంస్థవద్దకు వెళ్లి పయత్నించేమనీ కెనడాలో సంస్థలు లోగడ వాగ్దానం చేసిన 60 వేల టన్నుల గురించి వాటిలోగెడు వేల టన్నులకంటే ఎక్కువ న్యూస్ ప్రింట్ ఇవ్వలేమని తిమ అశక్తత తెలియజేసాయనీ శ్రీ నరేంద్ర తెప్పారు గతంలో 120 వేల టన్నులవరకు కెనడా న్యూస్ ప్రింట్ సరఫరా చేస్తుందని ఆయన తెప్పారు వచ్చే యేడాది కూడా కెనడానుండి న్యూస్ ప్రింట్ విషయంలో పెద్దగా ఆశలు పెట్టుకోవలసిన అవసరంలేదని ఆయన అన్నారు మానోక్ దిగుమతి విషయం పసావించి రవ్వన్ న్యూస్

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సంఘటితోద్యమాలు

ఎ.పి.టి.యు.సి. అనుబంధ సంఘాల సన్నాహాలు

హైదరాబాద్ జూలై 31

అత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసనగా రాష్ట్రంలోని ఎ ఐ టి యు సి అనుబంధ సంఘాలు సంఘటిత ప్రతాపోద్యమాలను నిర్వహిస్తాయి

ఆగస్టు నెలలో ఒక రోజు సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఆగస్టు 15న సమ్మె చేయనున్నట్టు సింగరేణికార్మికులు కార్మిక సంఘమూ ఎ పి ఎస్ ఆర్ టి సి కార్మిక సంఘమూ నోటీసులు ఇచ్చాయి. చట్టబద్ధమైన రేషనింగ్ పద్ధతి పెట్టాలని ఈ సంఘాలు కోరుతున్నాయి

కరీంనగర్ జిల్లాలో ఎ ఐ టి యు సి సంఘాలు ఆగస్టు మొదటి వారంలో ఆహార ధాన్యం నిల్వల్ని స్వాధీనం చేయించే కార్యక్రమం సాగిస్తారు

రామగుండం, ఏలూరు మొదలైన అనేక పట్టణాలలో కూడా సంఘటిత పక్షా ఉద్యమాలు సాగించడానికి ఎ ఐ టి యు సి అనుబంధ సంఘాలు కార్యక్రమాలు రూపొందించాయి

తమ్మారెడ్డి నాయకుల ప్రకటన

ధాన్యం నిల్వచేయడానికి వ్యతిరేకంగా గవర్నర్ సలహాదారు జారీచేసిన ఉత్తరువును తమ్మారెడ్డి పార్టీ రాష్ట్రశాఖ సహాయ కార్యదర్శి డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ శాసన మండలి సభ్యులు శ్రీ వి ఎ కృష్ణారావు ఒక ప్రకటనలో విమర్శించారు గవర్నర్ సలహాదారు ఉత్తర్వు నిల్వలను నిరోధించడానికి ఐ టి ఆ, ప్రభుత్వ అనుమతితో నిల్వచేయడాన్ని ప్రోత్సహిస్తుందని వారు విమర్శించారు

జిల్లాలు మధ్య కొన్నవరి బాణాపై ఆంక్షలు తొలగించడంపై ఎగుమతులపై ఆంక్షలు

పరకాల జిల్లా హిందీ ప్రచారకుల సమావేశం

వరంగల్ జూలై 31

మనపురమ ఉన్నత పాఠశాలలో వరంగల్ జిల్లా హిందీ ప్రచారకుల సమావేశము శ్రీ నరహరిస్వామి అధ్యక్షతన జూలై 29న జరిగింది జిల్లా వరంగల్ హిందీ ప్రచార సభ ఆధ్యక్షతన కమిటి ప్రచార కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరస్వామి సమావేశాన్ని ప్రారంభించారు స్వాతంత్ర్యము సిద్ధించి 25 సంవత్సరాలు దాటినప్పటికిని హిందీ భాష పరిపాలనం హిందీ యేతర ప్రాంతాలలో సంతృప్తికరముగా జరగ లేదని దాదాపు అన్ని ఉన్నత పాఠశాలలలో హిందీ కేంద్రాలు స్థాపించాలని కోరారు శ్రీ దశరథం హిందీ భాషా ప్రాముఖ్యాన్ని వివరించారు

శ్రీ పి గట్టయ్య మనకు ఆంగ్లమునకు మచ్చారము పోలేదని దక్షిణాన కొన్ని ప్రాంతాలలో హిందీపై మచ్చారము లేక పోయినదని హిందీ ప్రచార సంస్థలుకూడా సరిగా తోడుపడుటలేదని భావించవచ్చునని అన్నారు

శ్రీ సుదర్శనం హిందీని రాజభాషగా గుర్తించి ప్రచార కార్యక్రమాన్ని పటిష్టము చేయవలసినదని కోరారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో హిందీ ప్రచార కార్యక్రమాన్ని దిగ్విజయ మొనరించడానికి జాతీయ భావకుల సహకారం చేత ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు హరిజన హక్కుల సంరక్షణ సంఘం ఒక ప్రకటనలో తెలిపినది బాదర్ మాబ్ తోని అది హిందూ భవనంలో ఈ తరగతులు నిర్వహిస్తారు.

ఆగస్టు 8వ తేదీ అది హిందూ భవనంలో వివరాలు తెలుసుకోవచ్చు

రేడియో ఐసోటోపుల ఎగుమతి

న్యూఢిల్లి జూలై 31 యు ఎన్ ఐ

కొలంబోలో జరుగనున్న కేంద్రం ఇస్తుంది ఆస్ట్రేలియా ఎక్స్పోర్టు ఒకటి ఎడిషనల్ మరికా దేశాలలోని రేడియో ఐసోటోపులను వాడికి సంబంధించిన పరికరాలను ఎగుమతి చేస్తున్నదని నేడిక్కడ అధికారికంగా తెలియజేసినది

అండమాన్ రేడియో ఎక్స్ పక్షన అవుతుపమ అనేకాలు ఎగుమతిద్వారా రోజూ కోటిన్నర రూపాయలు సంపాదిస్తున్నది ఈ అదాయాన్ని పెంచడం మీద దృష్టి పెట్టడం జరుగుతున్నాయి

డి. ఎ. హెచ్చింపునకై విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికుల ఆందోళన

నిరాహార దీక్షారంభించనున్నట్లు

జి. ఈశ్వర్ ప్రకటన

హైదరాబాద్, జూలై 31 (పి టి ఐ)

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది కనీసం 20 శాతం మేరకు కరువుభత్యం పెంచని పక్షంలో నిరవధిక నిరాహారదీక్ష పాటించనున్నట్లు విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికుల సంఘం అధ్యక్షుడు పి దామోదరం సభ్యుడు శ్రీ జి ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలియజేశారు

ఇతర రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి శాఖల కార్మికులకు హెచ్చుజీతాలు తెలిసున్నారనీ, మన రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి కార్మికులకే మిగతా అందరి కంటే తక్కువ జీతాలు లభిస్తున్నాయనీ, ప్రస్తుం ధరలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా పెంచవలసి కరువు భత్యం పెంచాలనీ ఆయన విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్‌కు పంపిన లేఖలో తెలియజేశారు

నిరవధిక నిరాహార దీక్షలో తనతోపాటు రామగుండం, పాల్వంచ నగర విభాగాల నుండి మరో అరుగురు కార్మిక ప్రతినిధులు కూడా పాల్గొంటారని ఆయనతెలియజేశారు

నల్గొండలో పాల శీతలకేంద్రం

నల్గొండ జూలై 31 (పి టి ఐ)

ఈ సంవత్సరం ఇక్కడ సహకార రంగంలో ఒక పాలశీతల కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు నల్గొండజిల్లా కలెక్టర్ ఎల్ సుబ్బయ్య తెలిపారు

నగ్నారు రైతుల అభివృద్ధి సొసైటీ సంస్థ తన బాణాగా మీరులతల రూపాయలు సమకూర్చడానికి అంగీకరించినట్టు ఆయన చెప్పారు

వాక్సినేషన్ పద్ధతులే స్వస్తి చెప్పాలని ప్రజల చికిత్సకుల అఖిలభారత మహాసభ విజ్ఞప్తి

లక్నో జూలై 31 యు ఎన్ ఐ

సామూహిక వాక్సినేషన్ కార్యక్రమాలను ఆ పేర్ల రోగాలను నిర్మూలించే పద్ధతులను స్వస్తి చెప్పాలని అఖిలభారత ప్రకృతి చికిత్సా మహాసభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినది

ప్రకృతి చికిత్సావిధానానికి వాక్సినేషన్ పద్ధతిని సిద్ధపరచాలని మహాసభ ప్రకృతి చికిత్సకులను సమాయత్తను కోరనది

ఆరోగ్యాన్ని తగ్గించే వాటిలో కాపాడుకోవడం లో ప్రకృతిచికిత్స విధానానికి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా ఆ చికిత్సా విధానాన్ని గుర్తించాలని మహాసభ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరింది

వేల వీరు గాలి తగలకుండా అయిపోకముందే బాడీ కాలాన్ని నివారణకు చర్యలు తీసుకోవాలని కూడా మహాసభ ప్రభుత్వాన్ని కోరనది

ఆహారాన్ని పీపాలలో, డబ్బాలలో నిలవ చేయడం వల్ల ఆరోగ్యానికి ఏర్పడే ప్రమాదాలు తెలిసి ఆరోగ్య సదరాలు దృష్టి తగకుండా తగిన చర్యలు చేపట్టాలని మహాసభ కోరనది

మద్యపానాన్ని అమలు జరపనిపోట ఆదుర్గతులు తొలగించిన పోటా చేయ అమలు పరచాలని కోరనది

1980 సంవత్సరాలు వాక్సినేషన్ పద్ధతిలో నిర్వహించిన వాక్సినేషన్‌కు సంబంధించిన రాష్ట్ర తొలగింపులని మహాసభ కోరనది

ఇటీవలనే ఆ పని చేశారని గుర్తించనది

మహాసభ ఈ మూడు రోజుల సమావేశంలో సూరా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మిశ్రా ఉదాలీ ప్రకృతిచికిత్సను సంబంధించి తీర్మానాలు కూడా చికిత్సా విధానంగా గుర్తించాలని పేర్కొంటారు

నిరసిల్ల తాలూకాలో 130 గ్రామాల విద్యుద్దీకరణ

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జూలై 31

